



19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

సోమవారం 20 2025


# దీపావళి.. వెలుగుల పండగ

## అజ్ఞానంపై జ్ఞానం, చెడుపై మంచి విజయం



**సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి..**

భారతీయ ఆధ్యాత్మికాచారాలలో పండుగలకున్న ప్రాధాన్యత ప్రత్యేకమైనది. పండుగను అభిమానించని భారతీయుడు ఉండడు. ప్రత్యేకంగా పండుగను చేసుకోని నాస్తికులు సైతం పండుగ దినాలను మాత్రం ఖచ్చితంగా సంతోషంగా అనుభవించే తీరతారు. అది పూజతో నిమిత్తం లేనిది. సంతోష ఉత్సాహాలకు నిలయమైనది. కాబట్టే పండుగ అనే భావన ఎటువంటివారిలోనైనా అలౌకికానందాన్ని పంచుతుంది. ఒక్కో పండుగ ఒక్కో ప్రత్యేకమైన శోభను చేకూరుస్తూ మానసికోల్లసాన్నిస్తూ గృహాలకు కొత్త అందాలను ఇస్తుంది. అందుకే చిన్నా, పెద్దా అందరూ వీటికోసం ఎంతో ఆర్తిగా ఎదురుచూస్తుంటారు. పండుగల సంబరాలు చిన్న పిల్లలవే అయినప్పటికీ ఆ ముచ్చట్లను పెద్దలు కూడా ఎంతో సంతోషంగా అనుభవిస్తారు. వరలక్ష్మీ వ్రతం, అట్లతద్ది, నాగుల చవితి వంటి పండుగలను స్త్రీలు

మిగతా 2 లో..

# దీపావళి వెలుగులు జిల్లా ప్రజల జీవితాల్లో ఆనందం నింపాలి

**కలెక్టర్ పి. ప్రావీణ్య**

**టపాసుల దుకాణదారులు అన్ని భద్రతా చర్యలు పాటించాలి**

**కలెక్టర్ సూచనలు**



**సంగారెడ్డి మేజా న్యూస్ ప్రతినిధి....**

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య జిల్లా ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ వెలుగులు ప్రతి ఇంటిలో ఆనందం నింపాలని ఆమె ఆకాంక్షించారు.జిల్లా ప్రజలు దీపావళి పండుగను ఉత్సాహంగా జరుపుకుంటూ, అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు.టపాసులు కాల్చేటప్పుడు ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలన్నారు.టపాసులు విక్రయించే దుకాణదారులు ప్రభుత్వ అనుమతులు పొందిన నాణ్యమైన పటాకులు మాత్రమే అమ్మాలని, సరసమైన ధరలకు వినియోగదారులకు అందించాలన్నారు.పిల్లలు పెద్దల పర్యవేక్షణలోనే టపాసులు కాల్చాలని కలెక్టర్ సూచించారు.టపాసులు కాల్చేటప్పుడు సింథటిక్ వస్త్రాలు ధరించకుండా, కాటన్ దుస్తులు ధరించడం సురక్షితమని కలెక్టర్ తెలిపారు.పటాకులు కాల్చేటప్పుడు పెట్రోలు, డీజిల్ వంటి దహన పదార్థాల దగ్గరికి వెళ్లకూడదని, అలాగే పర్యావరణహిత పటాకులను వినియోగించడం ద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించవచ్చని అన్నారు.అగ్ని ప్రమాదాలు లేదా గాయాలు సంభవించిన సందర్భంలో వెంటనే సమీప వైద్య కేంద్రాన్ని లేదా అగ్నిమాపక శాఖను సంప్రదించాలని, అత్యవసర పరిస్థితుల్లో టోల్‌ఫ్రీ నంబర్ 101 కు సమాచారమివ్వాలని సూచించారు.శాంతి, భద్రత, ఆనందాలతో కూడిన దీపావళి పండుగ జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.

# ప్రార్థించే పెదవుల కంటే సహాయం చేసే చేతులే మిన్న"

**ప్రజాసేవకుడు పడమటి అనంత్ రెడ్డి**

**12 సంవత్సరాలుగా అలుపెరుగని సేవా యజ్ఞం**

**వృద్ధులకు చేతికర్రలతో మొదలైన సేవలా**

**గుంతపల్లి లో రైతులకు మసాలా పంపిణీ చేసి**

**రైతుల హృదయాల్లో చెరగని ముద్ర**

**గుంతపల్లిని ఆదర్శ గ్రామంగా మార్చిన మనిషి**

**"స్వార్థం లేకుండా సేవే జీవితం" అని జీవిస్తున్న నిస్వార్థపరుడు**



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలంలోని గుంతపల్లి గ్రామానికి చెందిన పడమటి అనంత్ రెడ్డి పేరు వినగానే ప్రజలందరికీ గుర్తుకువచ్చేది ఆయన చేసిన సేవా కార్యక్రమాలు, మనసులోంచి వచ్చే మానవతా భావం. పదేండ్లకు పైగా తన స్వంత నిధులతో, ఎవరి ఆశ లేకుండా, ప్రజల కోసం సేవ చేస్తూ సాగుతున్న ఈ నిస్వార్థపరుడు గ్రామం మాత్రమే కాదు, మొత్తం మండలానికే ఆదర్శంగా నిలిచారు. 12 సంవత్సరాల క్రితం వృద్ధులకు "ఆసరాగా" చేతికర్రల పంపిణీతో ప్రారంభమైన ఆయన సేవా యజ్ఞం, నేడు అనేక రూపాలు దాల్చింది. కరోనా కాలంలో కూరగాయల పంపిణీ, పంటకాలంలో రైతులకు మసాలా పంపిణీ, పశువులు చనిపోయినప్పుడు రైతులకు ఆర్థిక భరోసా, విద్యార్థులకు ఉచిత సైకిళ్లు పంపిణీ ు ఇలా ఎన్నో కార్యక్రమాలతో ప్రజల మనసుల్లో చోటు సంపాదించారు. కొండాపూర్ మండలంలోని గుంతపల్లి, మల్లేపల్లి, చర్ల, గోపులారం వంటి పలు గ్రామాల్లో ఆయన సేవా ముద్ర కనిపిస్తుంది. ఎండకు వానకు తడవకుండా అంగళ్లలో కూరగాయలు అమ్మే మహిళలకు స్టాండ్‌లు, గొడుగులు, రైతులకు వర్షకాలంలో రక్షణగా పంచడం ఆయన సర్వసాధారణమైన పని. గుంతపల్లి గ్రామ అభివృద్ధిలో కూడా ఆయన పాత్ర అగ్రగామి. గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు, సీసీ కెమెరాలు, త్రాగునీటి బోర్లు ఏర్పాటు చేయించి, నేటి గుంతపల్లిని కొండాపూర్ మండలానికి ఆదర్శంగా నిలిపారు. సేవకు ఎటువంటి హద్దులు లేవని నిరూపిస్తూ ఆసుపత్రుల్లో ఉన్న రోగులను వ్యక్తిగతంగా పరామర్శించి, చికిత్సకు ఆర్థిక సహాయం అందించడం, పేద కుటుంబాల పెళ్లిళ్లకు సహకారం, యువతకు క్రీడా టోర్నమెంట్లు ఉచితంగా నిర్వహించడం, మరణించిన కుటుంబాలకు భరోసా కల్పించడం ు ఇవన్నీ పడమటి అనంతరెడ్డి ప్రజామనసుల్లో ఎందుకింత ప్రత్యేకమయ్యారో చెప్పేస్తున్నాయి. ప్రార్థించే పెదవులకన్నా సహాయం చేసే చేతులే మిన్న అని తన జీవితం ద్వారా నిరూపిస్తున్న ఈ నిజమైన ప్రజాసేవకుడు మరిన్ని సేవా కార్యక్రమాలు

మిగతా 5 లో..

# తల్లిని కొట్టి చంపిన తనయులు/ మనుమలు తల్లిని కొట్టి చంపిన తనయులు/ మనుమలు

8 లో..

# దీపావళి.. వెలుగుల పండగ



(మొదటి పేజీ తరువాయి..)

ఇష్టపడితే, ఉగాది, వినాయక చవితి వంటివి ఎక్కువ



శాతం పురుషులు ఇష్టపడడం సహజంగా జరుగుతూ ఉంటుంది. ఐతే వయసుతో నిమిత్తం లేకుండా, స్త్రీ, పురుష భేదం లేకుండా అందరూ ఇష్టపడే ఏకైక పండుగ మాత్రం దీపావళి ఒక్కటే. దక్షిణ భారతదేశమంతా మూడు రోజులపాటు జరుపుకునే దీపావళి ఎంతో ఉత్తేజకరమైన పండుగ. ఆశ్వయుజ బహుళ

చతుర్దశి, అమావాస్య, కార్తీక శుద్ధ పాఢ్యమి మూడు రోజులనూ కలిసి సమగ్రమైన దీపావళి. ఈ మూడు రోజుల్లో మొదటిది నరక చతుర్దశి. రెండవది దీపావళి. మూడవది బలిపాడ్యమి. దీపావళి ఈ పండుగను ఆచరించే విధానంలో అనేక గాధలున్నాయి. 1. నరకాసుర వధ, 2. బలి చక్రవర్తి రాజ్యదానము, 3. శ్రీరాముడు రావణ సంహారానంతరం అయోధ్యకు తిరిగి వచ్చి భరతునితో సమావేశమగుట (భరత్ మిలాప్), 4. విక్రమార్క చక్రవరి పట్టాభిషేకం. భారత దేశమంతటా ప్రచారమున్న గాధ నరకాసుర వధ. ఆశ్వయుజ కృష్ణ చతుర్దశి నాటి రాత్రి రెండు జాములకు తరువాత శ్రీకృష్ణుడు నరకాసురుని వధించెను. నరకుడి పీడ వదలటంతో ఆనందపరవశులైన ప్రజలు అదే రాత్రి మిగిలిన భాగమును, మరుదినమునను మహోత్సవాలు జరుపుకొన్నారు. ఆనాటి ఉత్సవాలకు చిహ్నంగా ప్రజలు ప్రతి యేటా ఈ రెండు రోజులూ గొప్పగా పండుగలు చేసుకొంటున్నారు. భరత్ మిలాప్ : శ్రీరామచంద్రుడు రావణ వధానంతరం లంక నుండి అయోధ్యా నగరానికి మరల తిరిగిరావడం, పట్టాభిషేకం జరగడం ఈనాడే అంటారు. శ్రీరాముడు భరతునితో మరల కలియుటకు ఉపలక్షణంగా "భరత్ మిలాప్" అను పండుగ ఉత్తర భారతమంతా నేటికీ చేస్తున్నారు. ఈ విశ్వాసం వల్లనే రాజులు విజయదశమి నాడు సీమోల్లంఘన చేసి శత్రువులపై దాడి చేసి, విజయంతో దీపావళి నాడు మరలి వచ్చుట సంప్రదామయ్యింది. ఒక్కో పురాణంలో, ఒక్కో ధర్మ శాస్త్రంలో ఒక్కో గాధ లిఖించబడినప్పటికీ నరకాసుర వధ మాత్రమే దీపావళి పండుగకు అంకురార్పణ అన్న గాధనే అందరూ అనుసరిస్తుండడంతో అదే స్థిరపడిపోయింది. దీపావళి ఆశ్వయుజ మాస బహుళ చతుర్ధశిని 'నరక చతుర్ధశి' అని, ఆ మరుసటి రోజును 'దీపావళి' అమావాస్య అని అంటారు. ఇది పిన్నలకూ, పెద్దలకూ సరదా పండుగ. తలస్నానం చేసి, కొత్త దుస్తులు ధరించడం, పిండివంటలతో భోజనం చేసి, సాయంత్రం కాగానే దీపాల్ని వరుసగా వెలిగించి, అనంతరం టపాకాయలు కాల్చడం ఈ పండుగకు ఆనవాయితి. నరకాసుర సహారం జరిగినందుకు ఆనంద సూచకంగ జరుపుకొనే ఈపండుగ, మార్వాడీలకు ఇంకో విధంగా కూడా ప్రత్యేకమైనది. వారికిది లక్ష్మీ పూజాదినం. పాత ఖాతాలు మూసేసి, కొత్త పద్దులు ప్రారంభిస్తారు. శ్రీకృష్ణుడు సత్యభామ సమేతుడై లోకకంటకుడైన నరకాసురుని వధించినందుకు సంబరంగా జరుపుకొనే ఈ దీపావళి పండుగను దేవదానవులు పాలసముద్రాన్ని మధించినప్పుడు వచ్చిన దివ్యజ్యోతి ఈ జీవకోటికి వెలుగును ప్రసాదించిన విశిష్టమైన రోజుగా మరియు శ్రీరామచంద్రుడు రావణ సంహారం గావించి సీతాదేవితో అయోధ్యకు చేరి పట్టాభిషిక్తుడైన శుభసందర్భంగా కూడా చెప్పుకుంటారు. దీపావళికి దేదీప్యమైన దివ్యకాంతుల దీపాలను అలంకరించి, బాణాసంచా కాలుస్తూ, అందరూ వారి వారి ఆనందాలను వ్యక్త పరుస్తూ ఉంటారు. ఇక ప్రకృతి పరంగా ఆలోచిస్తే, ఈ కాలమందు సర్వజీవులను వ్యాధిగ్రస్తులను చేసే కీటకాలు, పంటలను నాశనము చేసే క్రిమికీటకాలు అధికంగా ఉద్భవిస్తాయి. కనుక ఈ బాణాసంచా కాల్పుల వల్ల కీటకసంహారం కలిగి ప్రజలకు అన్నివిధాల మేలు జరుగుటకే ఈఆచారం పెట్టి ఉంటారని పెద్దలు చెప్తూ ఉంటారు. దీపావళి ఏ ఇంటి యందు దీపాలు సమృద్ధిగా వెలుగుతాయో, ఆ ఇంట శ్రీమహాలక్ష్మి ప్రవేశిస్తుందని మనకు ఋగ్వేదం చెప్తోంది. అటువంటి పుణ్య దిన సాయం సంధ్యా కాలమందు లక్ష్మీస్వరూపమైన తులసికోట ముందు తొలుత దీపాలు వెలిగించి, శ్రీమహాలక్ష్మి అష్టోత్తరశతనామాలతో క్రింద వర్ణించిన విధంగాపూజ గావించి, ఈ సర్వప్రాణ కోటికి హృదయ తాపాలను పోగొట్టు సర్వ సంపన్న శక్తివంతురాలుగా భావించి, నివేదన చేసి, పూజానంతరం గృహమంతా దీపాలంకృతం చేయుటవల్ల కాలి అందియలు ఘల్లు ఘల్లుమని అన్నట్లు ఆమహాలక్ష్మి ప్రసన్నమౌతుందట!







# అధైర్య పడొద్దు అండగా ఉంటా

## -తక్షణ ఆర్థిక సహాయంగా 20 వేలు అందజేత

## -మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**



అధైర్య పడొద్దు అండగా ఉంటానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఆదివారం పెద్దలింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన రాజిరెడ్డి ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇటీవల పూర్తిస్థాయిలో దగ్ధమైన నేపథ్యంలో ఆ ఇల్లును పరిశీలించి, అతని కుటుంబ సభ్యులను ఓదార్చి తక్షణ ఆర్థిక సహాయంగా 20,000 రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు హరీష్ రావు ను పార్టీ తో పనిలేకుండా,ఆపద వచ్చింది అంటేనే ఆపద్బాంధవుడులా అండగా ఉంటాడని, కష్టాల్లో అండగా నిలుస్తారని సంతోషం వ్యక్తం చేశారు.



# దీపావళి పండగ శు భాకాంక్షలు తెలిపిన మంత్రి

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి**



రాష్ట్రంలోని ప్రజలందరికీ దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా జిల్లా ప్రజలకు శుభాకాంక్షల్లో తెలిపారు దీపావళి అంధకారంపై వెలుగుని, చెడుపై మేలుని సూచించే పండుగ. ప్రతి ఇంటా ఆనందం, ఐక్యత, సౌభ్రాతృత్వం నిండిపోవాలని ఆకాంక్షిస్తున్నాను. ప్రజల జీవితాల్లో వెలుగులు నిండిపోవాలని, అభివృద్ధి సుసంపన్నత చిగురించాలని కోరుకుంటున్నాను. పటాకులు పేల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించి పర్యావరణాన్ని కాపాడాలని అందరినీ కోరుతున్నానని అన్నారు. జిల్లా ప్రజలందరూ ఈ పండుగను కుటుంబ సభ్యులు, స్నేహితులతో ఆనందంగా జరుపుకోవాలని, సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం:

## ఎం జయలక్ష్మి, డిసిఓ, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు.

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి**

జిల్లాలోని అన్ని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు గల ఖాళీలను భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల / కళాశాల, ఇస్నాపూర్ ప్రధానోపాధ్యాయురాలు, డిసిఓ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలు ఎం. జయలక్ష్మి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. బాలికలకు ఇస్నాపూర్ ,చిట్కూల్, రంజోల్, రాయికోడ్, అందోల్ గురుకుల పాఠశాలలు బాలురకు హత్నూర, నల్లవాగు, నారాయణఖేడ్, సింగూరు, కొండాపూర్, న్యాల్కల్ పాఠశాలల్లో అవకాశం ఉన్నందున ఇంతకు ముందు దరఖాస్తు చేసుకున్నవారు, ప్రవేశ పరీక్ష రాసినవారు. పరీక్ష రాయని వారు ఆసక్తిగలవారందరు తమ దరఖాస్తులను ఇస్నాపూర్ బాలికల పాఠశాలలో ఈ నెల 22వ తారీఖు (బుధవారం) మధ్యాహ్నంలోపు సమర్పించ వలసిందిగా కోరుతున్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి మెరిట్, రిజర్వేషన్ ఆధారంగా ప్రవేశం కల్పించబడుతుందని తెలిపారు.

# సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గం మండల పరిధిలోని చాప్ట(కె) గ్రామానికి చెందిన చిల్లెల నర్సు గోండా సీఎంఆర్ఎఫ్ చెక్కు 19,000 రూపాయలు మరియు కంగ్టి మండల పరిధిలోని గాజులపాడ్ గ్రామ పరిధిలోని తండా నివాసి మెగావత్ రంజిత్ సింగ్ సీఎంఆర్ఎఫ్ చెక్కు 22,000 రూపాయలు మరియు హైదరాబాద్ లోని మలక్ పేట్ నివాసి పంతుల రామయ్య సీఎం సహాయనిధి చెక్కు 53,000 రూపాయల చెక్కులును ఆదివారం ఎమ్మెల్యే స్వగృహంలో లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోజి రెడ్డి మాజీ సిడిసి చైర్మన్ నరసింహ రెడ్డి మాజీ ఎంపీపీ మాధవరావు పాటిల్ పండరి, విఠల్,బిరామ గౌడ్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు



# బిజెపి ఎంపీలు పెద్దన్న పాత్ర పోషించాలి

**కొండాపూర్ మేజర్ న్యూస్**



హైకోర్టు స్టేతో స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచి పోయాయి తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ప్రకారం రిజర్వేషన్లు 50% మించరాదన్న నిబంధనను పట్టించుకోలేదని హైకోర్టు స్టే విధించింది. ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించినా, కేసు కొట్టివేయడంతో ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయింది. గవర్నర్ వద్దే ఫైలు పెండింగ్‌రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో తీర్మానం ఆమోదించి గవర్నర్‌కు పంపగా, గవర్నర్ ఆ ఫైలు పెండింగులో ఉంచారు.తదుపరి కేంద్ర ప్రభుత్వాన్ని కోరినా కేంద్రం స్పందించలేదు. రాష్ట్రంలో బీసీ సంఘాలు, నాయకులు, ప్రజా సంఘాలు బంద్‌కు పిలుపునిచ్చి, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం సహా అన్ని పార్టీలూ మద్దతు ప్రకటించాయి.42% రిజర్వేషన్ చట్టబద్ధతకు 9 షెడ్యూల్‌లో చేర్చాలి బీసీలకు 42% రిజర్వేషన్ చట్టపరంగా అమలు కావాలంటే, కేంద్ర ప్రభుత్వం ఆ చట్టాన్ని 9 షెడ్యూల్‌లో చేర్చి ఆమోదించాలి. అప్పుడు మాత్రమే చట్టబద్ధత ఏర్పడుతుంది. తెలంగాణ ఏర్పాటు కోసం పోరాడినట్లే బీసీల కోసం పోరాటం చేయాలి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో కేసీఆర్ ఇద్దరు ఎంపీలతో కేంద్రాన్ని కదిలించి, ప్రజా మద్దతుతో తెలంగాణను సాధించినట్లు, బీసీ రిజర్వేషన్ల సాధనకూ ఇలాంటి సమగ్ర పోరాటం అవసరం. బీజేపీ ఎంపీలు పెద్దన్న పాత్ర పోషించాలి తెలంగాణలో బీజేపీకి ఉన్న ఎంపీలు, రాజ్యసభ సభ్యులు రాజీనామా చేసి,కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించే ప్రయత్నం చేయాలి అని బి ఆర్ఎస్ జిల్లా యువ నాయకులు ఎర్రోళ్ల రవి డిమాండ్ చేశారు. "బీసీలకు న్యాయం కోసం ముందుకు వస్తే ప్రజల ఆశీర్వాదం బీజేపీకి మంచి పేరు వస్తుంది" అని ఆయన అన్నారు. బీసీల కోసం బలమైన ఐక్య పోరాటం అవసరం బీసీ సంఘాలు, ప్రజా సంస్థలు, రాజకీయ పార్టీలు ఒకే వేదికపైకి రావాల్సిన సమయం ఇది.42 శాతం రిజర్వేషన్ కేవలం హామీ కాదు ౹ బీసీల హక్కు అని రవి స్పష్టం చేశారు.

# ఫైనాన్స్ వేదింపులకు యువకుని ఆత్మహత్య

**మేజర్ న్యూస్, నంగునూరు:-**



ఫైనాన్స్ అధికారుల వేదింపులు భరించలేక యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం రాత్రి బద్దిపడగలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన అవేటి వినోద్ కుమార్ (28) ఆరు నెలల కిందట సిద్దిపేట లోని ఓ ప్రైవేట్ ఫైనాన్స్లో రూ 50 వేల చెల్లించి రూ. 4.లక్షల 50 వేల లోన్తో డోజర్ ట్రాక్టర్ కొనుగోలు చేశాడు. ట్రాక్టర్ సరిగా నడవకపోవడంతో కిస్తులు కట్టడంలేదు. దీంతో డబ్బులు కట్టాలని ఫైనాన్స్ అధికారులు వేదింపులకు గురి చేస్తున్నారు. వారి వేదింపులు పెరగడంతో మనస్థాపానికి గురై శనివారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంతో ఉరి పెట్టుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అతనికి భార్య రేఖ, కూతురు కీర్తన. కుమారుడు అక్షిత్ ఉన్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రాజగోపాల్ పేట ఎస్సై టి.వివేక్ తెలిపారు.ఈ విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన యువకులు తలో వంతుగా రూ. 12,000 లు జమ చేసి ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి అందజేశారు.ఇలా ఫైనాన్స్ సంస్థలు ప్రజలను ఇబ్బందులకు గురి చేయొద్దని కోరారు.

# సమస్యలు వెలికి తీసేదే జర్నలిజం.

సమస్యలు వెలికి తీసేదే జర్నలిజం

**హెల్త్ కార్డుల కోసం కృషి.**

**ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో..**

**టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు శంకర్ దయాల్ చారి.**




**రామాయంపేట మేజర్ న్యూస్**

సమాజంలో సమస్యలను వెలికి తీసేదే జర్నలిజం.ప్రతి జర్నలిస్టు ఆ కోణంలో సరికొత్త ఆలోచనతో పదును పెట్టాల్సి ఉందన్నారు.ఆదివారం జరిగిన రామాయంపేట ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ



స్వీకారోత్సవానికి జిల్లా అధ్యక్షునితో పాటు ఐజేయు సభ్యులు మిన్పూర్ శ్రీనివాస్, బుక్క అశోక్ టి.యు.డబ్ల్యూ.జే రాష్ట్ర గ్రామీణ విలేకరుల సంక్షేమ సంఘం సభ్యులు కంది శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీకర ఫంక్షన్ హాల్లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మద్దెల సత్యం సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శంకర్ దయాల్ చారి మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి చెప్పుకోదగ్గ కృషి చేయడం లేదన్నారు. ఏదేని ఆపద సమయాల్లో కార్పొరేట్ వైద్యం కలగానే మిగిలిందన్నారు. ఐజేయు సభ్యులు మిన్పూర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రామాయంపేటలో టీయూడబ్ల్యూజే పక్షాన రెండు ప్రెస్ క్లబ్ లు తమ ఆధీనంలో పనిచేస్తాయన్నారు. ఒకరిపై ఒకరు ఎలాంటి వ్యాఖ్యలు చేయరాదన్నారు.సత్యం నేతృత్వంలో ఏర్పాటైన ప్రెస్ క్లబ్ న్యాయబద్ధంగా ఉండటంవల్లే తాము ఈరోజు కొత్త కార్యవర్గంతో ప్రమాణ స్వీకారోత్సవం చేయించామన్నారు. కంది శ్రీనివాసరెడ్డి ప్రసంగిస్తూ విలేకరులు వాట్సాప్ వార్తలతో పాటు స్వయంగా గ్రామీణ ప్రాంతాల్లో జటిల సమస్యలను వెలికి తీయాలన్నారు. టీయూడబ్ల్యూజే రాష్ట్రంలో ఎంతో పటిష్టవంతంగా పనిచేస్తుందని చెప్పుకొచ్చారు.బుక్క అశోక్ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు అంకితభావంతో పనిచేయాల్సి ఉందన్నారు.నూతన అధ్యక్షులు మద్దెల సత్యం మాట్లాడుతూ జర్నలిస్టుల సామాజిక మార్పుకు దారి తీసే శక్తిగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు.జిల్లా నాయకులు పాతూరి రమేష్ గౌడ్ మాట్లాడుతూ విలువలతో కూడిన జర్నలిజం అవసరమన్నారు.జిల్లా సంయుక్త కార్యదర్శి మర్కు నగేష్ మాట్లాడుతూ టీయూడబ్ల్యూజే పక్షాన రామాయంపేట ప్రెస్క్లబ్ బలమైన శక్తిగా ఎదగాలన్నదే మా లక్ష్యం అన్నారు. నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో..అధ్యక్షులు మద్దెల సత్యం,ఉపాధ్యక్షుడిగా ధర్పల్లి బైరవరెడ్డి ప్రధాన కార్యదర్శిగా రాగి లింగం ,కోశాధికారిగా కట్ట ప్రభాకర్ ,సహాయ కార్యదర్శులుగా రామారావు యాదగిరి, కుస్తీ నారాయణ ముఖ్య సలహాదారులుగా చంద్రపు అమరేందర్ రెడ్డితో పాటు కొత్త కార్యవర్గ సభ్యులుగా బోయిని రాజు, కమ్మరి వెంకటరాములు, మేకల శివాజీ,రాచపల్లి సురేష్, సిహెచ్. సుమన్, బాధ్యతలు స్వీకరించారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో పాల్గొన్న చింత ప్రభాకర్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మాగంటి సునీతకు మద్దతుగా షేక్ పేట్ డివిజన్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రతి గడప గడపకు గత BRS పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యలను వివరించారు .. కాంగ్రెస్ బాకీ కార్డులు అందజేశారు.కాంగ్రెస్ కు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటుతో బుద్ధిచెపాలన్నారు.

## పలు అభివృద్ధి పనులను పరిశీలించిన...

## తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య..

**దుబ్బాక / అక్బరు పేట-**



భూంపల్లి మేజర్ న్యూస్: మండలం కేంద్రంలోని భూంపల్లి గ్రామం లోని ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం కాంపౌండ్ వాల్ పనులను ఆదివారం రోజున ఎస్సి ఎస్టీ చైర్మన్ వెంకటయ్య పరిశీలించారు. పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని నాణ్యతగా నిర్మించాలని గుత్తాదార్ ను కోరారు. డబుల్ బెడ్ రూమ్ దాసరి కాలిని లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను ప్రారంభించడానికి ఒక నమూనాను సిద్ధం చేయాలని తదుపరి పనులను త్వరగా ప్రారంభించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంకటయ్య తో పాటు నాయకులు జన్నారెడ్డి రణం శ్రీనివాస్ జనార్దన్ మల్లుపల్లి రమేష్ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన..తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య

**దుబ్బాక మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని పెద్ద గుండవెల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నక్కల దామోదర్ రెడ్డి అమ్మ నక్కల బాలవ్వ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని దామోదర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించిన ఎస్సి ఎస్టీ చైర్మన్ బక్కీ వెంకటయ్య పరామర్శించారు.నక్కల బాలవ్వ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థించి వారి కుటుంబీకులకు ప్రగాడ సానుభూతి తెలిపారు. బక్కి వెంకటయ్య తో పాటు బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మల్లుగారి ప్రేమ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ చిన్ని సంజీవరెడ్డి బిఆర్ఎస్ నాయకులు రాళ్ల బండి ప్రవీణ్ గంట అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో చాల్కి మాజీ సర్పంచ్ పెంటప్ప మృతి

**న్యాల్కల్ , సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని చాల్కి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ పెంటప్ప అనారోగ్యం కారణంగా ఆదివారం మృతి చెందారు. గ్రామంలో జరిగిన మాజీ సర్పంచ్ పెంటప్ప అంత్యక్రియల్లో ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యుడు నాగేష్ శెట్కార్ పాల్గొని ఆయన భౌతిక భాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆరోగ్యంగా జాగ్రత్తగా ఉండాలని ధైర్యం చెప్పారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ భాస్కర్ రెడ్డి,న్యాల్కల్ పిఏసిఎస్ చైర్మన్ సిద్ధిలింగయ్య స్వామి, గుణవత్ పటేల్, కొండల్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# మండల ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య

**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**

రాయికోడ్ మండల పట్టణ ప్రజలకు అధికారులకు నాయకులకు దీపావళి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య ఈసందర్భంగా దీపావళి ఆశ్వయుజ బహుళ త్రయోదశి నుండి ప్రారంభమయ్యే అయిదు రోజుల దీపావళి పండుగ అయిదు రోజుల దీపావళి ఉత్సవాలు 1) ధన త్రయోదశి 2 ) నరక చతుర్దశి 3) దీపావళి 4)బలి పాడ్యమి 5) భగినీ హస్త భోజనం దీపావళి యొక్క సారాంశం దీపావళి అంటే వెలుగు, ఆనందం, ధర్మం పై అధర్మం సాధించిన విజయం. పసుపు గడపలు, మామిడి తోరణాలు, పువ్వుల మాలలతో ఇళ్లు ప్రకాశిస్తాయి. రాత్రి పసిడి వెలుగులా దీపాలు మెరవడం చీకటిని తరిమికొట్టే కాంతి విజయానికి చిహ్నం. నరకాసుర సంహారం ఈ పండుగకు మూలం. శ్రీకృష్ణుడు సత్యభామతో కలిసి నరకాసురుణ్ని సంహరించి లోకానికి విముక్తి ఇచ్చాడు. ఆ రాత్రే చీకటి మాయమైంది అందుకే దీపావళి పండుగ. ధన త్రయోదశి (ధన్వంతరి జయంతి మరియు ధనలక్ష్మీ పూజ ఈ రోజు ఆరోగ్యానికి, ఐశ్వర్యానికి ఆరంభం. ధన్వంతరి అవతార దినం ఆయుర్వేదానికి ఆద్యదేవుడు. ఉదయం స్నానం చేసి ధన్వంతరిని తూర్పుదిశగా పూజించాలి. వైద్యులు ఈ రోజు పూజిస్తే వారి చేతులు అమృతస్పర్శ కలుగుతాయని విశ్వాసం. సాయంత్రం ధనలక్ష్మీదేవి పూజ సౌభాగ్యానికి, సంపదకు దారితీయుతుంది. నరక చతుర్దశి (అభ్యంగస్నానం మరియు యమ పూజ సూర్యోదయానికి ముందు నువ్వుల నూనెతో స్నానం చేయాలి. యమ ధర్మరాజుని స్మరించి “యమాయ తర్పయామి” అంటూ తర్పణం చేయాలి.సాయంత్రం దీపాలు వెలిగించి పితృదేవతల శాంతి కోసం ప్రార్థించాలి.ఈ రోజు స్నానం చేసినవారికి నరక భయం ఉండదని శాస్త్రం చెబుతుంది.దీపావళిమహాలక్ష్మీ పూజ మరియు కుబేర వ్రతం దీపాల పండుగ వెలుగు మరియు సంతోషానికి సంకేతం. ఈ రోజు మహాలక్ష్మీదేవిని ఆరాధిస్తే సర్వసంపదలు లభిస్తాయి. కుబేర వ్రతం, లక్ష్మీ అష్టోత్తర పూజ చేయడం ఐశ్వర్యదాయకం. చీకటిని తొలగించి కొత్త వెలుగును ఆహ్వానించే రోజు ఇది. దీపం జ్యోతి పరంబ్రహ్మ దీపం సర్వతమోపహమ్ దీపం అనేది పరమాత్మ స్వరూపం దీపావళి ఆ వెలుగును మనలో వెలిగించే పర్వదినం. బలి పాడ్యమి (బలి చక్రవర్తి దర్శనం మరియు గోవర్ధన పూజ ఈ రోజు మహాబలి చక్రవర్తి భూలోకానికి దర్శనం ఇస్తాడని నమ్మకం.ఇళ్ల ముంగిట దీపాలు, తోరణాలు, రంగురంగుల ముగ్గులతో స్వాగతం పలుకుతారు.బలి పూజలో ఈ శ్లోకం చదవాలి:“బలిరాజ నమస్తుభ్యం విరోచన సుతప్రభో గోవర్ధన గిరిని కృష్ణుడు ఎత్తిన రోజు



కూడా ఇదే ప్రజల రక్షణకు సంకేతం.భగినీ హస్త భోజనం సోదర సోదరీ స్నేహ బంధం అన్నదమ్ములు అక్కాచెల్లెళ్ళ ఇళ్లకు వెళ్ళి వారి చేత భోజనం చేయాలి. తిలకం దిద్దించుకోవడం సోదర ప్రేమకు ప్రతీక.యముడు యమునకు ఇచ్చిన వరప్రకారం, ఈ రోజు భోజనం చేసినవారికి అపమృత్యు దూరమవుతుంది. కుటుంబ బంధాలు బలపడే పవిత్ర దినం ఇది దిపావళి పండుగ దీపాల వెలుగులు మీ జీవితంలో సంతోషం, ఐశ్వర్యం, శాంతి సమాధానము నింపాలి అని తెలిపారు

# మల్లం ఐలయ్య కుటుంబాన్ని పరామర్శించిన హరీష్ రావు



**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్..**

కుకునూరుపల్లి బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు మల్లం ఐలయ్య కూతురు మేఘన ఇటీవలే ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది.విషయం తెలుసుకున్న మాజీమంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు మేఘన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యంగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట రాజ్యసభ సభ్యుడు వద్ది రాజు ఎమ్మెల్సీ యాదవ రెడ్డి గజ్వేల్ బిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు దేవి రవీందర్ పి.అమరేందర్ నూనె కుమార్ అనంతుల నరేందర్ మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు ఉన్నారు.

# పొదుపు ద్వారా ఆర్థిక అభివృద్ధి...

**మేజర్ న్యూస్, నంగునూరు:-**



పొదుపు ద్వారనే ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చు అని పురుషుల పొదుపు సంఘం సమితి అధ్యక్షులు కడారి తిరుపతిరెడ్డి అన్నారు. ఆదివారం నంగునూరు పురుషుల పొదుపు సంఘం లో సంఘ సభ్యుడైన జంగిటి నరసింహులు మృతి చెందగా అతనికి పొదుపు సంఘంలో సామూహిక నిధి 1, సామూహిక నిధి 2, అభయ నిధి విపత్సహాయ నిధిసహాయనిది రూ 80 వేలు మంజూరైనట్లు తెలిపారు. తన పొదుపు బోనస్ అభయ నిధి రూ8635 కలిపి రూ 8,8635 నామిని అయిన మృతుడు నరసింహులు భార్య బాల్ లక్ష్మి కి అందజేశారు. బతికున్న సమయంలో పొదుపు చేసుకున్నట్లయితే కుటుంబీకులకు ఎంతో ధీమాగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంఘంలో సభ్యులై పొదుపును అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామా సంఘ అధ్యక్షులు రాజపేట గోపాల్, పాలకవర్గ సభ్యులు తుపాకుల శ్రీనివాస్, సత్యనారాయణ, మల్లేశం, రామచంద్రారెడ్డి,చంద్ర ప్రకాష్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం..

**రామాయంపేట మేజర్ న్యూస్**



హవేలీ ఘనపూర్ మండలం ఔరంగాబాద్ తాండకు చెందిన బానోతు లోకియా అనారోగ్యంతో మృతిచెందగా, దహన సంస్కారాల నిమిత్తం గంగానాయక్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఆర్థిక సహాయం అందించారు. ఆదివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సంఘం సభ్యులు మృతుని కుటుంబానికి దహన సంస్కారాల నిమిత్తం నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన గంగ నాయక్ యూత్ అసోసియేషన్ సభ్యులను తాండావాసులు ప్రశంసించారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు సూర్య, ఉపాధ్యక్షుడు రాజు, మాజీ సర్పంచ్ పూల్ సింగ్ జెడ్ తదితరులు పాల్గొన్నారు .ఫోటో ఉంది మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న గంగానాయక్ యూత్ అసోసియేషన్ సభ్యులు

# టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్త..

**దుబ్బాక మేజర్ న్యూస్:**



దీపావళి పండుగ ప్రతి ఒక్కరిలో అందాలు సంతోషం కలిగించాలి. తప్ప విషాదం కాకూడదని డాక్టర్ హేమ రాజ్ సింగ్ అన్నారు. జాగ్రత్తలు పాటిస్తే దీపావళి పండుగ ను సంతోషంగా జరుపుకోవచ్చని అన్నారు. ప్రజలకు దీపావళి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. దుబ్బాకలోని ప్రభుత్వ దవాఖాన లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ హేమ రాజ్ సింగ్ మాట్లాడారు. టపాసులు కాల్చేటప్పుడు దూరంగా ఉండి కాల్చాలన్నారు.కచ్చితంగా కాటన్ దుస్తులు ధరించడం మంచిదని సూచించారు. ఎవరికైనా టపాసులు కాల్చేటప్పుడు ఆసమయంలో ప్రమాదం జరిగితే 108కి సమాచారం అందించాలన్నారు. ప్రభుత్వ దవాఖానకు చికిత్స కోసం రావాలని తెలిపారు. ఎలాంటి ప్రమాదం జరిగిన ప్రభుత్వ దవాఖాన లో చికిత్స అందించేందుకు వైద్య సిబ్బంది ఉంటారని వెల్లడించారు. ప్రతి ఒక్కరు సంతోషాలతో ఆనందంగా జరుపుకోవాలన్నారు.

# పేకాట ఆడుతున్న నలుగురిపై కేసు నమోదు

**న్యాల్కల్ : సూర్య మేజర్ న్యూస్:-**

న్యాల్ కల్ మండలం రేజింతల్ గ్రామంలోని అంజిరెడ్డి వ్యవసాయ పొలంలో పేకాట ఆడుతున్న నలుగుపై కేసు నమోదు అయినట్లు హద్నూర్ ఎస్సై సుజిత్ తెలిపారు. గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు జూదం ఆడుతుండగా వారి వద్ద నుండి రూ:15690 నగదుతో పాటు 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. దాడి చేసిన వారిలో స్థానిక పోలీసులు మహేష్ సాయికుమార్ మోహన్ లు ఉన్నారు.

# ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



దీపాల తేజస్సుతో అంధకారాన్ని పారద్రోలే దీపావళి పండుగను ప్రజలు సంతోషంగా, సఖ్యతతో జరుపుకోవాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రతి ఇంటా వెలుగులు నిండిపోవాలని, ప్రతి హృదయం ఆనందంతో మిలమిలలాడాలని ఆకాంక్షించారు...దీపావళి పండుగ మనకు సత్సంకల్పం, సత్కార్యానికి నిదర్శనమని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. మన సమాజంలో ప్రేమ, ఐకమత్యం, పరస్పర సహకారం పెంపొందించేలా ఈ పండుగ జరుపుకోవాలని ఆయన సూచించారు. పిల్లలు పటాకులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, పర్యావరణానికి హాని కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.ప్రతి ఇంటిలో ఆనందం, సుఖశాంతులు, ఐశ్వర్యం నెలకొనాలని, వెలుగు పండుగ అందరికీ కొత్త ఆశలు, విజయాలు తీసుకురావాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆకాంక్షించారు.

# లేచిన వెంటనే తలనొప్పి వస్తోందా



తలనొప్పి అనేది ఒక సాధారణ సమస్య. కొందరికి ఉదయం లేవగానే ఈ సమస్య మొదలవుతుంది. దీనిని ఎదుర్కోవటానికి, ప్రజలు తరచుగా మందులు తీసుకుంటారు. అయితే ఈ సమస్య ఎందుకు వస్తుందో తెలుసా? మీరు ప్రతిరోజూ ఉదయం నిద్రలేచిన వెంటనే తలనొప్పి సమస్యతో పోరాడుతుంటే, మీరు కొన్ని విషయాలు తెలుసుకోవాలి. నిద్రలేవగానే తలనొప్పి ఎందుకు వస్తుందో ముందుగా తెలుసుకుందాం. నిద్ర, తలనొప్పి మధ్య సమతుల్యతను కాపాడుకోవడం చాలా ముఖ్యం. నిద్రలేమి తలనొప్పికి కారణమైనట్లే, ఎక్కువ నిద్రపోవడం కూడా తలనొప్పికి కారణమవుతుంది. తలనొప్పి, నిద్ర సమస్యలు ముడిపడి ఉన్నాయి. నిద్ర లేకపోవడం వల్ల కూడా మీకు తీవ్రమైన తలనొప్పి రావచ్చు. ఒత్తిడి కూడా తలనొప్పికి కారణమవుతుంది. ఇది నిద్రను కష్టతరం చేస్తుంది. ఇది మరింత తలనొప్పికి దారితీస్తుందని వైద్యులు చెబుతున్నారు. శరీరానికి అవసరమైన నిద్ర లేకపోవడం మెదడు కణాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. క్రమంగా జ్ఞాపకశక్తి బలహీనపడటం ప్రారంభమవుతుంది. ఆలోచించే, అర్థం చేసుకునే సామర్థ్యం కూడా క్షీణించడం ప్రారంభమవుతుంది. మానసిక ఆరోగ్యం కూడా క్షీణిస్తుంది. దేశంలో వివిధ రకాల మద్యం బ్రాండ్లు అందుబాటులో ఉన్నాయి. మద్యం ప్రియులు తమకు నచ్చిన బ్రాండ్ తీసుకుని సేవిస్తుంటారు. అయితే కొంతమంది ప్రత్యేకంగా మద్యం తాగడానికి గోవాకు వెళ్తుంటారు. నిజానికి ఇతర రాష్ట్రాలతో పోలిస్తే గోవాలో మద్యం ధర చాలా తక్కువ. రోజంతా తగినంత నీరు తాగడానికి ప్రయత్నించండి. దీనితో పాటు, ఉదయాన్నే ఒక పెద్ద గ్లాసు నీరు తాగాలి. మంచి ఆహారం కూడా తలనొప్పిని దూరం చేస్తుంది. అన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ మీకు ఉపశమనం కలగకపోతే, ముఖ్యంగా జీవనశైలిలో మార్పులు చేసిన తర్వాత అప్పుడు వైద్యుడిని సంప్రదించండి.

# బ్రేక్‌ఫాస్ట్‌లోకి బ్రెడ్ ఆమ్లెట్ మంచిదేనా..?

## - తప్పక తెలుసుకోండి.. లేదంటే మీకే నష్టం

మనం రోజంతా యాక్టీవ్‌గా ఉండాలంటే బ్రేక్‌ఫాస్ట్ అనేది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. బ్రేక్ ఫాస్ట్ మన దేను స్టార్ట్ చేయడానికి కావలసిన శక్తిని ఇస్తుంది. అందుకే ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన అల్పాహారం తీసుకోవాలని వైద్యులు కూడా చెప్తారు. అయితే ఈ బిజీ లైఫ్‌లో చాలా బ్రేక్ ఫాస్ట్ త్వరగా చేయాలని బ్రెడ్ ఆమ్లెట్, మ్యాగీ వంటివి తింటారు. కానీ ఇవి ఎంతవరకు మనకు ప్రయోజనకరంగా ఉంటాయి.. వీటిని తినడం మంచిదేనా, కాదా అనేది ఎవరూ ఆలోచించరు. కాబట్టి ప్రతిరోజూ దీనిని అల్పాహారంగా తినడం మంచిదా? దీని గురించి నిపుణులు అంటున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. బ్రెడ్ ఆమ్లెట్ బ్రేక్ ఫాస్ట్ కోసం త్వరగా చేసుకునే ఫుడ్‌లలో ఒకటి. వీటిని తినడం వల్ల మనకు కొన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయి. వీటిలో ఉపయోగించే గుడ్లలో ప్రోటీన్ ఉంటుంది. ఇది కండరాల మరమ్మత్తు చేస్తుంది. అలాగే జీవక్రియను మెరుగుపరుస్తుంది. అదనంగా, గుడ్లలోని అమైనో ఆమ్లాలు జుట్టు, గోర్లు, చర్మ ఆరోగ్యాన్ని రక్షిస్తాయి. కానీ ప్రయోజనాలు మనం వాటిని ఎలా తింటామో దానిపై ఆధారపడి ఉంటాయి. బ్రెడ్ ఆమ్లెట్ బ్రేక్ ఫాస్ట్ కోసం త్వరగా చేసుకునే ఫుడ్‌లలో ఒకటి. వీటిని తినడం వల్ల మనకు కొన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయి. వీటిలో ఉపయోగించే గుడ్లలో ప్రోటీన్ ఉంటుంది. ఇది కండరాల మరమ్మత్తు చేస్తుంది.



అలాగే జీవక్రియను మెరుగుపరుస్తుంది. అదనంగా, గుడ్లలోని అమైనో ఆమ్లాలు జుట్టు, గోర్లు, చర్మ ఆరోగ్యాన్ని రక్షిస్తాయి. కానీ ప్రయోజనాలు మనం వాటిని ఎలా తింటామో దానిపై ఆధారపడి ఉంటాయి. సాధారణంగా, వారానికి రెండుసార్లు గుడ్లు తినడం సరిపోతుంది. కొలెస్ట్రాల్ సమస్యలు ఉన్నవారు పరిమితికి మించి గుడ్లు తినడం ప్రమాదకరం. జర్నల్ ఆఫ్ ది అమెరికన్ హార్ట్ అసోసియేషన్‌లో నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం, వారానికి 7 గుడ్ల కంటే ఎక్కువ తినే ఆరోగ్యవంతులు కూడా గుండె జబ్బుల ప్రమాదాన్ని ఎదుర్కొన్నట్టు తెలుస్తోంది. ఆమ్లెట్‌లో అధిక-నాణ్యత ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు ఉంటాయి. శక్తిని అందించే కార్బోహైడ్రేట్‌లు కలిగిన బ్రెడ్‌తో ఆమ్లెట్ తినడం వల్ల శరీరానికి అవసరమైన ప్రోటీన్, కార్బోహైడ్రేట్‌లు, కొవ్వులు, విటమిన్లు లభిస్తాయి. అయితే, బ్రెడ్ ఆమ్లెట్ ఆరోగ్య విలువ ఎక్కువగా బ్రెడ్ రకం, ఆమ్లెట్ వండే పద్ధతిపై ఆధారపడి ఉంటుంది. మల్టీ-గ్రెయిన్ బ్రెడ్ ఫైబర్‌ను అందిస్తుంది. జీర్ణక్రియకు సహాయపడుతుంది. అయితే, పిండితో తయారు చేసిన బ్రెడ్‌లో ఫైబర్ ఉండదు. అంతేకాకుండా, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచుతుంది.

మరోవైపు, ఆమ్లెట్ తయారు చేయడానికి సంతృప్త కొవ్వులు అధికంగా ఉన్న నూనెలను ఉపయోగిస్తే, ఆ అల్పాహారం ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. బ్రెడ్ ఆమ్లెట్ శరీరానికి త్వరిత శక్తిని అందిస్తుంది. అలాగే దానిలోని ప్రోటీన్ కండరాల ఆరోగ్యానికి సహాయపడుతుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

అయితే, బ్రెడ్‌లో పోషకాలు తక్కువగా, కేలరీలు ఎక్కువగా ఉండటం వల్ల, శరీరానికి పూర్తి పోషకాలు అందవు. అలాగే ఆమ్లెట్ కోసం వాడే కొవ్వును పెంచుతుంది. దీన్ని క్రమం తప్పకుండా తినడం వల్ల పోషకాహార లోపాలు ఏర్పడతాయి. కాబట్టి వీటిని మితంగా తినడం మంచిది.








# కలబందను చీప్‌గా చూడొద్దు..



## - ఊహాకందని లాభాలున్నాయ్ మరీ!

కలబంద ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. కలబందను తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు నయం చేయడంలో ఔషధంలా పనిచేస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా సహాయపడుతుంది. ముఖ్యంగా కలబందతో అనేక చర్మ, జుట్టు సమస్యలను పరిష్కరించవచ్చు.కలబంద ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. కలబందను తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు నయం చేయడంలో ఔషధంలా పనిచేస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా సహాయపడుతుంది.ముఖ్యంగా కలబందతో అనేక చర్మ, జుట్టు సమస్యలను పరిష్కరించవచ్చు. అందుకే చాలా మంది మంచి చర్మం, జుట్టు కోసం కలబందను ఉపయోగిస్తారు. అయితే, కలబంద జుట్టు, చర్మానికి మాత్రమే కాకుండా శరీరానికి కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. కలబందను తీసుకోవడం వల్ల అనేక వ్యాధులు నయమవుతాయి. మధుమేహంతో బాధపడేవారు కలబందను తీసుకోవడం వల్ల చాలా మేలు జరుగుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుతుంది.ముఖం మీద మొటిమలు తగ్గడానికి, కలబంద ఫేస్ ప్యాక్ వేసుకోవచచు. ఇది మొటిమల సమస్యను సమర్థవంతంగా తొలగిస్తుంది. కలబందతో పసుపు కలిపి ఫేస్ ప్యాక్ తయారు చేసుకోవచ్చు.కలబందలో పెద్ద మొత్తంలో పాలిసాకరైడ్లు ఉంటాయి. ఇవి సంక్లిష్ట చక్కెరలు. అంతేకాకుండా కలబంద రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా సహాయపడుతుంది.

# ఈ కాంబినేషన్ మీకూ ఇష్టమా?

ప్రతి ఒక్కరికీ టీ తాగే అలవాటు ఉంది. నిద్ర లేచింది మొదలు రోజు మొత్తంలో కప్పుల కొద్దీ టీ లాగించేస్తుంటారు. మరికొంత మందికి టీతో పాటు సిగరెట్లు కాల్చడం అలవాటు ఉంటుంది. కానీ ఈ అలవాటు ఆరోగ్యానికి చాలా హానికరమని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే ఇది క్రమంగా. నేటి కాలంలో ప్రతి ఒక్కరికీ టీ తాగే అలవాటు ఉంది. నిద్ర లేచింది మొదలు రోజు మొత్తంలో కప్పుల కొద్దీ టీ లాగించేస్తుంటారు. మరికొంత మందికి టీతో పాటు సిగరెట్లు కాల్చడం అలవాటు ఉంటుంది. కానీ ఈ అలవాటు ఆరోగ్యానికి చాలా హానికరమని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే ఇది క్రమంగా శరీరాన్ని లోపలి నుంచి క్షీణింపజేస్తుంది. ముఖ్యంగా కార్పొరేట్ కల్చర్‌లో టీ తాగుతూ సిగరెట్లు కాల్చడం ఒక ట్రెండ్‌గా మారింది. కొందరు దీనిని స్టేటస్ సింబల్‌గా కూడా భావిస్తుంటారు. బ్రేక్ టైంలో చాలా మంది ఒత్తిడిని తగ్గించడానికి సిగరెట్లు తాగుతూ, టీ లేదా కాఫీ తాగడం చాలా సందర్భాల్లో మీరూ చూసే ఉంటారు.అయితే, ఈ అలవాటు గురించి నిపుణులు తీవ్రమైన హెచ్చరికలు జారీ చేస్తున్నారు. టీలోని కెఫిన్, సిగరెట్లలోని నికోటిన్ ఉంటుంది. ఈ రెండింటి కలయిక శరీరానికి చాలా హానికరం. ఇది క్రమంగా మీ ఆరోగ్యాన్ని క్షీణింపజేస్తుందని నిపుణులు అంటున్నారు. ధూమపానం ఊపిరితిత్తులకు ప్రమాదకరం. కానీ టీ లేదా కాఫీ వంటి కెఫిన్ కలిగిన పానీయాలతో ధూమపానం చేసినప్పుడు ఈ ప్రమాదం గణనీయంగా పెరుగుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. నికోటిన్, కెఫిన్ కలిపి తీసుకోవడం వల్ల శరీరంలోకి నికోటిన్ శోషణను గణనీయంగా పెంచుతుంది. ఇది శరీరానికి ఎక్కువ హాని కలిగిస్తుంది. ఈ కలయిక హృదయ స్పందన రేటును పెంచుతుంది. ఇది రక్తపోటును కూడా పెంచుతుంది.దీనివల్ల కార్డియాక్ అరిథ్మియా, గుండెపోటు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. ఇది గుండె ఆరోగ్యానికి చాలా హానికరం. నిపుణుల అభిప్రాయం ప్రకారం టీ తాగుతూ సిగరెట్ తాగడం వల్ల ఊపిరితిత్తులలో ఆక్సీకరణ ప్రక్రియలు పెరుగుతాయి. ఇది రెట్టింపు నష్టాన్ని కలిగిస్తుంది. టీ, సిగరెట్లు కలిపి తాగే అలవాటు ఉన్నవారికి కడుపు సమస్యలు వచ్చే అవకాశం ఉంది. వారికి ఒత్తిడి, క్యాన్సర్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం కూడా ఉంది. టీ-సిగరెట్లు అన్నవాహిక క్యాన్సర్ ప్రమాదాన్ని 30 శాతం వరకు పెంచుతాయి.టీలో యాంటీఆక్సిడెంట్లు అనే ఫైటోన్యూట్రియెంట్లు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మంచివిగా భావిస్తారు. అయితే ధూమపానం చేస్తున్నప్పుడు టీ తాగడం వల్ల ఈ పోషకాలు నాశనమవుతాయి. కాబట్టి టీ, సిగరెట్ల హానికరమైన అలవాటును వెంటనే మార్చుకోవడం అవసరం. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ అలవాటును క్రమంగా మానేయడానికి ప్రయత్నించాలి. ముందుగా మీరు తాగే టీ లేదా కాఫీ మొత్తాన్ని క్రమంగా తగ్గించి, ఆపై పూర్తిగా మానేయాలి. ఆ తర్వాత క్రమంగా ధూమపానం మానేయడం ప్రారంభించాలి. ఉదాహరణకు మీరు రోజుకు ఐదు నుంచి ఏడు సిగరెట్లు తాగితే దానిని క్రమంగా తగ్గించాలి. ధూమపానం చేసేవారి సహవాసాన్ని నివారించడం ఈ అలవాటును మానుకోవడానికి ఒక ప్రభావవంతమైన మార్గం. శరీర అలసట, ఒత్తిడిని తగ్గించడానికి ఉపయోగించే టీ, సిగరెట్ల కలయిక మీ ఆరోగ్యానికి చాలా హానికరం. కాబట్టి మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇప్పుడే ఈ అలవాటు మానేయడం మంచిది.

# తల్లిని కొట్టి చంపిన తనయులు/ మనుమలు



**వట్టిపల్లి సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండలము మరవెల్లి గ్రామములో సుమారు మూడు నెలల క్రితం ఘోరమైన విషాద సంఘటన జరిగినట్లు జోగిపేట సిఐ అనిల్ కుమార్ వట్టిపల్లి ఎస్సై లవ కుమార్ తెలిపినారు .చాకలి బసమ్మ భర్త రామయ్య వయసు 80 సంవత్సరాలు .ఈ మేరకు ముగ్గురు ముగ్గురు కొడుకులు ముగ్గురు మనుమలు. తేదీ01-07-25 నాడు సాయంత్రం 5 గంటల సమయంలో ఇంటి ముందు బంకుపై నిద్రపోయి క్రిందపడి దెబ్బ తాకి ఆరోగ్యం బాగాలేదని 3బి7- 25 నాడు జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించగా డాక్టర్ పరిశీలించి తదుపరి ఆరోగ్య పరిస్థితి బాగాలేనందున సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ తేదీ 4- 7 -25 నాడు మధ్యాహ్నము మూడు గంటల పది నిమిషములకు బసమ్మ మరణించినది. తేదీ 5- 7 -25 10 గంటలకు ఫిర్యాదుదారుడు చాకలి బషయ్య తండ్రి రామయ్య ఫిర్యాదు మేరకు కేసును నేరం సంఖ్య 54 /20 25 నేర విభాగము 1 94 బి ఎన్ ఎస్ ఎస్ మరణము లో కేసు నమోదు చేసినారు .మరణం పై కారణము తెలుసుకొనుటకు మృతురాలు శవపరీక్షా నిర్వహించినారు. శవమును అంత్యక్రియల గురించి కుటుంబ సభ్యులకు అప్పగించినారు 18, 10 ,25 పరిశోధనలో భాగంగా పోస్టుమార్టం నివేదిక తీసుకొనగా! సహజ మరణం కాకుండా చాతిలో తల ఇతర భాగాలలో దెబ్బలు తగిలి రక్తము గడ్డకట్టి గాయాలైనట్లు హత్య చేయబడినట్లు నివేదిక వచ్చినది. పరిశీలనలో భాగంగా పోలీసులు అసహజ మరణం నుండి హత్యగా పరిగణలోకి తీసుకొని హత్యకేసుగా నమోదు చేసినారు. కేసు పరిశీలనలో భాగంగా జోగిపేట సీఐ అనిల్ కుమార్ 18 బి10 -25 నాడు మరువెల్లి గ్రామానికి వెళ్లి కేసు పూర్వపరాలు తెలుసుకున్నారు. తల్లి పోషణ భారంగా మారిందని కుటుంబంలో గొడవలు జరుగుతున్నాయని, తేదీ 30-06-25 నాడు మధ్యాహ్నం రెండు గంటలకు అన్నదమ్ములము మా పిల్లలు కలసి మద్యం తాగిన తర్వాత అందరం కలిసి కట్టెలతో చేతులతో కొట్టి నామని ఫిర్యాదుదారుడు నిజమును ఒప్పుకున్నాడు .మానవత్వం మంట కలిసిందా! కన్నతల్లిని కడ చేర్చిన దుర్మార్గులు.%ఖ%1 చాకలి భాషయ్య తండ్రి రామయ్య %ఖ%2 అంబయ్య తండ్రి బశయ్య %ఖ%3 వెంకయ్య తండ్రి రామయ్య %ఖ%4 నర్సింలు తండ్రి బక్కయ్య %ఖ% 5 మోహన్ తండ్రి బశయ్య %ఖ%6 రాజు తండ్రి వెంకయ్య, వీరందరిని అరెస్టు చేసి. జ్యుడీషియల్ రిమాండ్ పంపినట్లు జోగిపేట సిఐ అనిల్ కుమార్ తెలిపినారు.

# అల్లాదుర్గ్ మెటల్ కుంట రోడ్డుపై ప్రమాదం.

**వట్టిపల్లి సూర్య మేజర్ న్యూస్.**



వట్టిపల్లి మండలం .వట్పల్లి మరియు గట్టుపల్లి మధ్య దాబాకు కొద్ది దూరంలో ఆదివారం రాత్రి 7 గంటలకు యేసు రత్నం. గ్రామం రామచంద్రపురం .బండి నెంబర్ టీఎస్ 15 ఈ ఎల్ 6 4 3 2 ,బైక్ పై ప్రయాణిస్తున్నాడు .రోడ్డు గుంతల మయంగా మారడం చేత అదుపుతప్పి క్రింద పడిపోయినాడు. గట్టుపల్లికి చెందిన శ్రీనివాస్ రెడ్డి అతని మిత్రులు కలిసి క్రిందపడిన యేసు రత్నంకు సహకరించి, వట్టిపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చినారు .వెంటనే స్పందించిన పోలీసులు 108 అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించినారు.

# న్యాల్కల్ మండల ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ జడ్పీటీసీ కొత్తపల్లి భాస్కర్ రెడ్డి



**న్యాల్కల్ , సూర్య మేజర్ న్యూస్:-**

న్యాల్కల్ మండల పట్టణ ప్రజలకు అధికారులకు నాయకులకు దీపావళి పండుగ సందర్భంగా శు భాకాంక్షలు తెలియజేసిన మాజీ జడ్పీటీసీ కొత్తపల్లి భాస్కర్ రెడ్డి మాట్లాడుతు ఈసందర్భంగా దీపావళి ఆశ్వయుజ బహుళ త్రయోదశి నుండి ప్రారంభమయ్యే అయిదు రోజుల దీపావళి పండుగ అయిదు రోజుల దీపావళి ఉత్సవాలు 1) ధన త్రయోదశి 2 ) నరక చతుర్దశి ) దీపావళి )బలి పాద్యమి 5) భగినీ హస్త భోజనం దీపావళి యొక్క సారాంశం దీపావళి అంటే వెలుగు, ఆనందం, ధర్మం పై అధర్మం సాధించిన విజయం. పసుపు గడపలు, మామిడి తోరణాలు, పువ్వుల మాలలతో ఇళ్లు ప్రకాశిస్తాయి. రాత్రి పసిడి వెలుగులా దీపాలు మెరవడం చీకటిని తరిమికొట్టే కాంతి విజయానికి చిహ్నం. నరకాసుర సంహారం ఈ పండుగకు మూలం. శ్రీకృష్ణుడు సత్యభామతో కలిసి నరకాసురుణ్ని సంహరించి లోకానికి విముక్తి ఇచ్చాడు. ఆ రాత్రే చీకటి మాయమైంది అందుకే దీపావళి పండుగ. ధన త్రయోదశి (ధన్వంతరి జయంతి మరియు ధనలక్ష్మీ పూజ ఈ రోజు ఆరోగ్యానికి, ఐశ్వర్యానికి ఆరంభం. ధన్వంతరి అవతార దినం ఆయుర్వేదానికి ఆద్యదేవుడు. ఉదయం స్నానం చేసి ధన్వంతరిని తూర్పుదిశగా పూజించాలి. వైద్యులు ఈ రోజు పూజిస్తే వారి చేతులు అమృతస్పర్శ కలుగుతాయని విశ్వాసం. సాయంత్రం ధనలక్ష్మీదేవి పూజ సౌభాగ్యానికి, సంపదకు దారితీయుతుంది. నరక చతుర్దశి (అభ్యంగస్నానం మరియు యమ పూజ సూర్యోదయానికి ముందు నువ్వుల నూనెతో స్నానం చేయాలి. యమ ధర్మరాజుని స్మరించి "యమాయ తర్పయామి" అంటూ తర్పణం చేయాలి.సాయంత్రం దీపాలు వెలిగించి పితృదేవతల శాంతి కోసం ప్రార్థించాలి.ఈ రోజు స్నానం చేసినవారికి నరక భయం ఉండదని శాస్త్రం చెబుతుంది.దీపావళిమహాలక్ష్మీ పూజ మరియు కుబేర వ్రతం దీపాల పండుగ వెలుగు మరియు సంతోషానికి సంకేతం. ఈ రోజు మహాలక్ష్మీదేవిని ఆరాధిస్తే సర్వసంపదలు లభిస్తాయి. కుబేర వ్రతం, లక్ష్మీ అష్టోత్తర పూజ చేయడం ఐశ్వర్యదాయకం. చీకటిని తొలగించి కొత్త వెలుగును ఆహ్వానించే రోజు ఇది.దీపం జ్యోతి పరంబ్రహ్మ దీపం సర్వతమోపహమ్ దీపం అనేది పరమాత్మ స్వరూపం దీపావళి ఆ వెలుగును మనలో వెలిగించే పర్వదినం. బలి పాద్యమి (బలి చక్రవర్తి దర్శనం మరియు గోవర్ధన పూజ ఈ రోజు మహాబలి చక్రవర్తి భూలోకానికి దర్శనం ఇస్తాడని నమ్మకం.ఇళ్ల ముంగిట దీపాలు, తోరణాలు, రంగురంగుల ముగ్గులతో స్వాగతం పలుకుతారు.బలి పూజలో ఈ శ్లోకం చదవాలి:"బలిరాజ నమస్తుభ్యం విరోచన సుతప్రభో గోవర్ధన గిరిని కృష్ణుడు ఎత్తిన రోజు కూడా ఇదే ప్రజల రక్షణకు సంకేతం.భగినీ హస్త భోజనం సోదర సోదరీ స్నేహ బంధం అన్నదమ్ములు అక్కాచెల్లెళ్ళ ఇళ్లకు వెళ్ళి వారి చేత భోజనం చేయాలి. తిలకం దిద్దించుకోవడం సోదర ప్రేమకు ప్రతీక.యముడు యమునకు ఇచ్చిన వరప్రకారం, ఈ రోజు భోజనం చేసినవారికి అపమృత్యు దూరమవుతుంది.కుటుంబ బంధాలు బలపడే పవిత్ర దినం ఇది దిపావళి పండుగ దీపాల వెలుగులు మీ జీవితంలో సంతోషం, ఐశ్వర్యం, శాంతి నింపాలి అని తెలిపారు

# ఫెడరేషన్ బార్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షునిగా విష్ణువర్ధన్ రెడ్డి



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

నాంపల్లి కోర్టులో ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన మీటింగ్లో నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు వరుసగా మూడోసారి ఫెడరేషన్ బార్ ఆసోసియేషన్ గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో హైకోర్టు మాజీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కొండల్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, ప్రస్తుత అధ్యక్షుడు అనంతరెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా తనను మూడోసారి గౌరవ అధ్యక్షునిగా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా విష్ణువర్ధన్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేయజేశారు.

# ప్రార్థించే పెదవుల కంటే సహాయం చేసే చేతులే మిన్న" ప్రార్థించే పెదవుల కంటే సహాయం చేసే చేతులే మిన్న"

(మొదటి పేజీ తరువాయి..)ం

చేయాలని, ఆయనకు మంచి అవకాశాలు కలగాలని కొండాపూర్ మండల ప్రజలంతా కోరుకుంటున్నారు. "ప్రజల మేలు కోసం తన సొంత నిధులతో, తన సమయాన్ని అర్పించే పడమటి అనంతరెడ్డి%ొ% నిజమైన సేవకుడు, నిజమైన నాయకుడు."